# గిరిజనులకు బీఆర్ఎస్ పెద్దపీట

- బీఆర్ఎస్ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ
- గ్రామాల్లో ఉత్సాహంగా ప్రచారం



బయ్యారం : బీఆర్ఎస్‌లో చేరిన వారితో హరిప్రియా నాయక్



నెల్లికుదురు : బీఆర్ఎస్‌లో చేరిన వారిని స్వాగతిస్తున్న వీ శ్రీనివాస్

బయ్యారం, నవంబర్ 27 : గిరిజనులకు బీఆర్ఎస్ పెద్దపీట వేసిందని బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి హరిప్రియా నాయక్ అన్నారు. మండలంలోని పందిపంపుల, అల్లి గూడెం గ్రామాలకు చెందిన 70 కుటుంబాలు సనప బాబు, రాజారాం ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హరిప్రియా నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంవదర్భంగా ఆమో మాట్లాడుతూ... గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తండాలు, గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనుల జివితాల్లో వెలుగు నింపారన్నారు. గిరిజనులకు పోడు పట్టాలు అందించి, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు వర్తింపజేశారని తెలిపారు. మారుమూల గ్రామాలకు సైతం రహదారి కల్పించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో గిరిజనుల స్థితిగతులు మారాయని మార్పు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. మీ ఆడబిడ్డగా అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### బీఆర్ఎస్‌లో 50 మంది చేరిక

నెల్లికుదురు : కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం 50 మంది యువకులు గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి శంకర్ నాయక్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాల న్నారు. పార్టీలో చేరిన వారిలో రమేశ్, నవీన్, గంగరాజు, మురళీ, విజయ్, నాగరాజు, రాము, సమీర్, యశ్వంత్, ఉమేశ్, ఇమ్రాన్, నందు, గణేశ్, కార్తిక్, నరేశ్‌లతో పాటు మరో 30 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సర్పంచ్ బీ యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, నెల్లికుదురు పట్టణ అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి హెచ్ అశ్విన్, యెన్నం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గౌరారంలో ప్రచారం చేస్తున్న బిందు, బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్ జెండా పేదలకు అండ..

- జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు

బయ్యారం, నవంబర్ 27 : బీఆర్ఎస్ జెండా పేదలకు అండ అని జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు అన్నారు. సోమవారం మండలంలోని బల్యా తండా, గౌరారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు, షాదీముబారక్, దళిత బంధు, బీసీ బంధు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు ఆదుకుంటున్నారన్నారు. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్ భరోసా, 400 గ్యాస్ సిలిండర్, రైతు బంధు పెంపు వంటి అనేక పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన పలువురికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు బాలు, దేవోజీ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

### బయ్యారంలో..

బయ్యారం : మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం చేస్తున్నారు. ఇసుకమేది గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రామచంద్రాపురంలో స్వామి, జగత్‌రావుపేటలో ఎంపీపీ మౌనిక, మండల అధ్యక్షుడు తాతా గణేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు.

## బుగులోని జాతరలో గోవింద నామస్మరణ

రేగొండ, నవంబరు 27 : మండలంలోని పాండవుల గుట్ట వద్ద బుగులోని వేంకటేశ్వరస్వామి జాతరకు భక్తులు సోమవారం ఆధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో గుట్టలు మారుమోగాయి. రెండోరోజూ సోమవారం భక్తులు ఆధిక సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఏనుగు,మేకలతో చేసిన ప్రభబండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎస్సై నునిగంటి శ్రీకాంత్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి సమస్యలు తతెత్తకుండా ఆలయ మాజీ చైర్మన్ కడారి జనార్దన్, ఈవో బిళ్ల శ్రీనివాస్, సర్పంచ్ కట్లు రాణి, ఉప సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



రమేశ్ (ఫైల్)

తాడ్వాయి, నవంబర్ 27 : మండలంలోని నార్లాపురంలో ఈనెల 24న స్కూల్ వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు కాతా రమేశ్ మృతి చెందాడు. కిరాణ సామాను కొనుగోలు చేసి ఇంటికి బైక్‌పై వస్తుండగా తండ్రి కూతురును స్కూల్ వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో చిన్నారి యశ్విత మృతి చెందగా తండ్రి రమేశ్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. రమేశ్‌ను వరంగల్ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. తండ్రి, కూతుళ్లు ఒకే ఘటనలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

మహదేవపూర్, నవంబర్ 27 : కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు బంధును ఆపాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. దీంతో రైతులపై వారి కపట ప్రేమ బయటపడిందన్నారు. కలప స్మగర్లు, కాంగ్రెస్ నాయకులు పుట్ట మధుపై అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ గూండా రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా పుట్ట మధు గెలుపు ఖాయన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వేమునూరి జక్కయ్య, ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, సీహెచ్ తారాచందు, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మెరుగు లక్ష్మణ్, తలారి గట్టయ్య, గోగుల నాగేందర్, గోగుల మధు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఓటెయ్యాలి

**డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి • సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్**

కాటారం, నవంబర్ 27 : ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ బలగాలు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. డీఎస్పీ, సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు పోలీస్‌స్టేషన్ నుంచి ప్రధాన కూడలి మీదుగా కవాతు చేశారు. ఎన్నికల సమయంలో ఎవరు ఎలాంటి గొడవలకు పాల్పడవద్దన్నారు. కాటారం, మహాముత్తారం ఎస్సైలు అభినవ్, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

## నేడు కాటారంలో భారీ ర్యాలీ

కాటారం, నవంబర్ 27 : బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ అభ్యర్థి పుట్ట మధు గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్యారెడ్డి పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు కాటారం పెట్రోలు బంక్ నుంచి చింతకాని ఎక్స్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ ఉంటుందని తెలిపారు. ప్రచారానికి పుట్ట మధు, జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రానున్నారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- ఆలయాల్లో భక్తుల సందడి
- భక్తిశ్రద్ధలతో పూజలు, అభిషేకాలు

వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, ములుగు రూరల్, గోవిందరావుపేట, వెంకటాపురం (నూగూరు) నవంబర్ 27 : వివిధ మండలాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో వచ్చారు. నాగులమ్మ ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించి పాలను పుట్టలో పోశారు. సమ్మక్క–సారలమ్మకు మొక్కులు చెల్లించి దీపార్చన చేశారు. సూర్యోదయానికి ముందే భక్తులు జంపన్న వాగు, గోదావరి నదిలో దీపాలను వదిలారు. శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఏటూరునాగారం ఆలయం వద్ద పూజలో రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

### రామప్పలో..

వెంకటాపూర్ : మండలంలోని రామప్ప దేవాలయంలో సోమవారం వేలాది భక్తులు సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు దేవాలయాల్లో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. కేంద్ర మాజీ సహాయ మంత్రి, ఎంపీ పోన్న రాధాకృష్ణన్, వరంగల్ మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వామి వారిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కాళేశ్వరం : ఆలయంలో క్యూలో వేచి ఉన్న భక్తులు

### కాళేశ్వరంలో..

కాళేశ్వరం : ముక్తీశ్వర ఆలయంలో సోమవారం భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. గోదావరి పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు చేశారు. గోదావరి మాతకు దీపాలు వదిలి, సైకత లింగాలను పూజించారు. ఒకేరోజు రూ.7 లక్షల అదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మహేశ్ తెలిపారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 200 మంది భక్తులు సత్యనారాయణ వ్రతం చేశారు.

## హార్వెస్టర్ కింద పడి మహిళ మృతి



బానోత్ లక్ష్మి (ఫైల్)

ఇనుగుర్తి, నవంబర్ 27 : మండలంలోని మీట్యాతండాలో ప్రమాదవశాత్తు హార్వెస్టర్ కింద పడి మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోత్ లక్ష్మి (55), ఆమె భర్త కమ్మ తమ పొలంలో వరికోత మిషన్‌తో పొలం కోయిస్తున్నారు. లక్ష్మి ప్రమాదవశాత్తు వెనుక టైరు కింద పడి మృతి చెందింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.